
షా ఫిలిమ్స్ వారి...
వీరాధి వీరుడు
నిర్మాత: కొడాలి వీరరాఘవయ్య చౌదరి + దర్శకత్వం: ఏ.కాశిలింగం

# ★ వీరాధివీరుడు

## —: కథా సంగ్రహం :—

మధువు - మగువ - మకుటం తప్ప మరో ప్రస్తావనలేని రాజులూ - పదవులకై ప్రపంచాన్నే తలక్రిందులు చేసే మంత్రులూ - ఎదురుచెప్ప కుండా నోరు విప్పకుండా చచ్చినట్లు పడుండే ప్రజలూ - ఇదీ అనాటి ఇచ్ఛాపుర సంస్థాన పరిస్థితి.

అమరపురి సార్వభౌముడు గుణపాండ్య మహారాజు, తన తమ్ముడు ముఖారిని ఇచ్ఛాపురానికి రాజుగా నియమించాడు. భోగలాలసుడు ముఖారీ - దుష్టమంత్రి కంపనా - వీరి ఏలుబడిలో దేశమే వల్లకాడుగా మారింది. సచివులదే సర్వాధికారం. ఊ అంటే కారాగారం - ఆ అంటే అరణ్యవాసం.

కదిలితే పన్ను - మెదిలితే పన్ను - తలకు పన్ను - కళకు పన్ను పన్నులివ్వకపోతే ప్రాణాలే తీసుకున్నారు - పేరుకు రామరాజ్యం - చేసేది రాక్షసపాలన.

కంపన మంత్రి సైనికులు కసాయితనానికి ప్రసిద్ధి పొందిన రాబందులు - ప్రజలను హింసించడమే వారివృత్తి.

మానినీమణుల శీలభంగమే వారిదైనందిన కార్యక్రమం.

ప్రజాజీవిత శాంతినే భగ్నంచేసిన ఆనిరంకుశపాలనను ధిక్కరించా డొక యువకుడు - వీరాధివీరుడు.

చల్లారిపోయిన జాతిని చైతన్యవంతం చేయడానికి పూనుకున్నాడు. పిచ్చివాడన్నారతణ్ణి - బంధించారు - షష్టిపూర్తి మహోత్సవ సంరంభంలో మునిగి ఉన్న గుణపాండ్య మహారాజ సన్నిధిలో ప్రవేశపెట్టారు - దుష్టమంత్రుల ఇనుప పాదాలక్రింద పడి దేశం ఎలా నలుగుతున్నదో, నిండుసభలో నిర్భయంగా నిరూపించాడు - ఆ పిచ్చివాడు. మహారాజు కళ్లుతెరిచాడు, ఎవరీ యువకుడన్నారు - తీరాచూస్తే, చక్రవర్తి గుణపాండ్యుల మేనల్లుడు కంఠీరవుడే అని తెలిసింది.

అతడినే అమరపురికి సర్వసేనానిగా నియమించి, ఇచ్ఛాపురంలో శాంతి భద్రతలు కాపాడేందుకు పంపించాడు - మహారాజు. యువరాణి గిరికుమారి కూడా బావవెంట బయల్దేరింది,

ఇచ్ఛాపురాన సముద్రతీరం - సముద్రతీరాన బెస్తల నివాసం; జీవనోపాధికై నట్టనడి సంద్రాన ప్రాణంతో చెలగాటమాడే పల్లెజనం.

అటుపోతే సముద్రంలో భయంకర తిమింగలాలు - ఇటు వస్తే ప్రజల నెత్తురు బ్రదికుండగానే పీల్చే రాబందులు - ఎటుజూచినా మృత్యువుకోరలు ప్రత్యక్షం - బిక్కు బిక్కుమంటూ భయం భయంగా బ్రతికే ఆ పల్లెవారికి పెద్ద - మల్లయ్య. అతని కుమార్తె మల్లి. అతిలోక సుందరి. తలవని తలంపుగా ఆ అందాలరాణితో కంఠీరవునికి పరిచయమవుతుంది.

ఈలోగా, తాగుబోతు ముఖారీ - కంపన మంత్రి - ఇతర సామంతులూ - అమరపురి సామ్రాజ్యాన్నే కబళించాలని పద్మవ్యూహం పన్నారు. వాళ్లు రహస్యంగా ఒప్పందం చేసుకున్న రాజద్రోహ పత్రాలు మన వీరాధివీరుడి కళ్ళబడినై.

దేశద్రోహుల వ్యూహాలను పటాపంచలు చేస్తాడా ?

అలో లక్ష్మణా అని అలమటించే పీడిత ప్రజాకోటిని సముద్ధరిస్తాడా !

వీరాధివీరుడు విజయశంఖం పూరిస్తాడా ?

అంతిమ విజయం ఎవరిది ?

తానే జీవిత సర్వస్వమని నమ్ముకున్న రాకుమారిని స్వీకరిస్తాడా ?

చట్టాన్నీ శాస్త్రాన్నీ ధిక్కరించి, కులంలేని పిల్ల - మల్లిని స్వీకరిస్తాడా ?

తరతరాలుగా పాతుకుపోయిన కులతత్వ మహమ్మారి జయిస్తుందా ?

పవిత్ర ప్రేమకు పర్యవసానం ఏమిటి ?

# ★ పాటలు ★

రచన : వేణుగోపాల్ పాట 1 గాయనీమణులు : జిక్కి & కోరస్

కాంతల మజాలు కనరాని సుఖాలు
కళ్ళుతెరచి చూడరా - నారాజా - ఈ
కన్నెల ఆటపాటలు.... ॥కాంతల॥
జాలమదేలరా - జవరాలి నేలరా
సరసములాడుముర - సరదాలరాయుడా ॥కాంతల॥
వనితల విలాసం వలపులొలుకు ఉల్లాసం
కోమల చిరునగవుల వొలుకు సుమా వయ్యారం
కోరస్:- కోహినూరు వజ్రము - కోరియిచ్చు హృదయమే
ఓర్వగలేనోయి హృదిలోని విరహమే
కాలందాటినా కాంతసుఖం వ్యర్థమే ॥కాంతల॥

పాట 2

గాయని : పి. లీల

నన్నుపాలింపరారా వన్నెకాడా
ఇంత అలుకేల నాపైన వెన్నెలరేడా
నన్ను పాలింపరారా వన్నెకాడా
మనసున మల్లెలు విరిసే వన్నెకాడా - నా
మమతలు తీర్చగదోయి - వెన్నెలరేడా
నన్నుపాలింపరారా - వన్నెకాడా

పాట 3 గాయనీగాయకులు : జిక్కి, బాబురావు & కోరస్

నట్టనడి సంద్రాన - నావపై పోయె వో
రాజారారా రాజా వేగరారా రాజా రాజా
పెండ్లాము పిల్లలను - వొంటరిగ విడిచిపెట్టి

పెనుగాలికి తట్టుకుంటు - తెప్పలపై తేలుకుంటు
అలలపైన ఆడు - అనువైన పడవెక్కి
ఆవొడ్డుకు ఈవొడ్డుకు - ఆడుచు పోయేటి
రాజారారా రాజా వేగరారా రాజా రాజా
వింతైన తిమింగలం - విదిలించే సొరచేపలు
విసుగించి విసరికొట్టి - చెక్కలన్ని ముక్కలౌను
జంకుగొంకు లేకుండా - వేయరా వలనీవు
కొండలంటు అలలుదాటి - వొడ్డుచేర వేగిరమె
రాజా రాజా రాజా వేగరారా రాజా రాజా

పాట 4 గాయనిగాయకులు : లీల & పిఠాపురం

సాకి:- నీటిలోన చేప నిండుగా వుండురా
అదే వొడ్డున పడితే అల్లాడి పోవురా
ప్రకృతిలోపల పాము పుట్టలందుండురా
కాని, కోటలోపల కోడెత్రాచొకటి చేరీ
కాటేసి కన్నెలను కబళించుచుండెరా

సింగడు:- నీకు తెలిసినా నాకు తెలిసినా
ప్రజలకు ఏమితెలుసే - సింగి
ప్రజలకు ఏమితెలుసేసింగీ ఈప్రజలకు ఏమితెలుసే

సింగి:- భలే....చక్కని నాటక మొక్కటి ఆడుచు
సాగేటి మోసముల, సింగా చాటించి పోదమురా,
సింగా చాటించి పోదమురా

సింగడు:- వొళ్ళుతెలియకను కళ్ళుకానకను
కష్టాలు పెట్టారు సంఘం కళ్ళను కప్పేరు

సింగి:- ఆ....పల్లెలదోచీ పతివ్రితలను
ఎత్తుకపోయారూ. అయ్యో చెరలో వేసారు
సింగడు:- వానకురిసెను భూమిపండెను
ఈకరువెట్లొచ్చె - సింగి కీలకమెక్కడనే
సింగి:- ఈ పాపకర్మలు పట్టుకెళ్ళిరి కోటకు
పంటంతా - సింగా కూలిరి ప్రిజలంతా
సింగడు:- ఉన్నోళ్ళంతా వేపుకతింటే - సిన్నోళ్ళ
బ్రితుకేమే - సింగి సిన్నోళ్ళబ్రితుకేమే
సింగి:- ఆ....ఉన్నవాళ్ళను సిన్నోళ్ళప్పుడు
వరపిడి పెడ్తారు - ఎన్నో మార్పులు చేస్తారు
సింగడు:- కూలికి బదులుగ తాలును కొల్చెడి
కామందేమానే - సింగి కామందు ఏమానే
సింగి:- ఆ....కష్టజీవులకు తాలుకొలిచిన
తననోట మన్నేరా - సింగా తననోట మన్నేరా

పాట 5

గాయనీమణులు : జిక్కి & కోరస్

ఆశలూరెను కనులలో - అలలు లేచెను మనసులో
కళలు చిందెను నటనలో -
వయసుపొంగిన వనితకు - సాటి వేరెయున్నదా జగతిలో
వలపు వలలను వేయగా - వన్నెచిన్నెల పలుకగా
ఏ యువకునైన గెలువగా -
వయసుపొంగిన వనితకుసాటి - వేరెయున్నదా జగతిలో
నటనమాడే వనమయూరీ - వలచిచేరే తరుణమిదియే
మధురం యువతి అధరం - తరుణి హృదయం
ప్రేమసదనమురా ॥ ఆశ ॥

పాట 6 గాయకుడు : మాధవపెద్ది సత్యం

ఈ నిరంకుశం ఈ నిర్బంధం - ఎల్లకాలమిక ఇంతేనా
చల్లని రోజులు కరువేనా ॥ఈ॥
ప్రజాసేవ నీపరమలక్ష్యమని - దీక్షవహించిన వీరసింహమా
దేశద్రోహుల మోసములోబడి - ఘోరహింసలకు గురియైనావా
క్రూరులకోరల కెరయైనావా ॥ఈ॥
కులగోత్రాలూ జాతిమతాలను - చాటించెడి ఈ స్వార్థలోకమున
నిర్మల ప్రేమకు తావేలేదా - స్వేచ్ఛాజీవుల బ్రతుకింతేనా ॥ఈ॥
ప్రజాకంటకుల దురహంకారము - దుష్టనాయకుల దురంతాలను
పటాపంచలుగ పారద్రోలగ - ప్రజాశక్తులకు ఎదురేదీ
ఎదురేదీ - ఎదురేదీ.

సమాప్తం



## ★ న టీ న టు లు ★

| | |
|---|---|
| నటశేఖర్ శివాజీ గణేశన్ | సావిత్రి |
| O. A. K. దేవర్ | పండరీబాయి |
| వహాబ్ కాశ్మీరీ | మైనావతి |
| డి. బాలసుబ్రహ్మణ్యం | పద్మినీ ప్రియదర్శిని |
| రాజగోపాల్ | విజయలక్ష్మి |

ము న్న గు వా రు,

## ★ సాంకేతికవర్గం ★

| | | |
|---|---|---|
| స్క్రీన్‌ప్లే | — | కరుణానిధి |
| మాటలు | — | మహారథి |
| పాటలు | — | వేణుగోపాల్ |
| సంగీతం | — | టి. ఆర్. పావ; ఎ. ఎ. రాజు |
| ఎడిటింగ్ | — | బి. కందస్వామి |
| స్టూడియో | — | మెజస్టిక్ - నెప్ట్యూన్ & భరణీ |
| ప్రాసెసింగ్ | — | విజయా & ఎ. వి. యం. |
| కెమేరా | — | జి. దొరై |
| కళ | — | మోహన్ |
| మేకప్ | — | నాగేశ్వరరావు |
| నృత్యాలు | — | దండాయుధపాణి |
| సౌండ్ | — | పి. వి. కోటేశ్వరరావు |
| నిర్వహణ | — | పి. యల్. మోహన్ |
| పబ్లిసిటీ కన్సల్టెంట్స్ | — | రేవతీ పబ్లిసిటీస్ |
| ఆర్టిస్టు | — | టి. వి. యస్. శర్మ |

| నిర్మాత : | దర్శకుడు : |
|---|---|
| కొడాలి వీరరాఘవయ్య చౌదరి | ఎ. కాశీలింగం |

శ్రీ రామకృష్ణా, విజయవాడ-2.

— వాణీ రిలీజు